ఊరూరా వైద్యసేవలు

ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. గ్రామగ్రామాన ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలు ప్రజల ఆరోగ్యానికి భరోసానిస్తున్నాయి. సోమవారం శిబిరాలకు వచ్చిన రోగులకు ఆరోగ్య తనిఖీలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని జిల్లా కేంద్రాస్పత్రికి రిఫర్ చేశారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, 45 రోజుల పాటు కొనసాగే ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు కోరుతున్నారు.

–సాక్షి నెట్‌వర్క్.



బాడంగి: పాల్తేరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి పోటెత్తిన జనం



బొబ్బిలి: దిబ్బగుడ్డివలసలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో ప్రజాప్రతినిధులు, అధికారులు



బాడంగి: పాల్తేరులో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీటీసీ దివ్య, సర్పంచ్ వివేకా



రామభద్రపురం: కొండకెంగువలో రోగులకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు



రామభద్రపురం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం వద్ద ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ వద్ద పౌష్టికాహారం రుచి చూస్తున్న జెడ్పీటీసీ సరస్వతి



తెర్లాం: ఉద్దవోలులో రోగుల బీపీ తనిఖీ చేస్తున్న వైద్య సిబ్బంది



వంగర: మరువాడలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం వద్ద ప్రజాప్రతినిధులు, వైద్యారోగ్య సిబ్బంది



సంతకవిటి: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం వద్ద రోగులకు పంపిణీకి సిద్ధం చేసిన మందులు



మెంటాడ: జయితి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సన్యాసినాయుడు

క్లుప్తంగా

నేడు చింతాడలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

బొబ్బిలి: మండలంలోని చింతాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అధికారులు సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించాయి. ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు పాల్గొనే ఈ కార్యక్రమానికి మండల స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులంతా హాజరు కావాలని కోరారు.

హొంజరాంలోనూ ..

సంతకవిటి: మండలంలోని హొంజరాం గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్‌మోహన్‌రావు ఓ ప్రకటనలో సోమవారం వెల్లడించారు. ఉదయం జరిగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంబాల జోగులు పాల్గొంటారని, మండల స్థాయి పార్టీ నేతలు, అధికారులంతా హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు పార్టీ విస్తృత స్థాయి సమావేశం

బాడంగి: స్థానిక స్వామి కల్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ మండల విస్తృత స్థాయి సమావేశాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు, జేసీఎస్ కన్వీనర్ బొమ్మినాయుని వెంకటనాయుడు, మరిపి శంకరరావు ఓ ప్రకటనలో సోమవారం వెల్లడించారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ సమావేశంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు కూడా పాల్గొంటారని, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులంతా హాజరు కావాలని వారు కోరారు.

పైడితల్లికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



పోలిపల్లి పైడితల్లికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం: స్థానిక పట్టణంలోని పోలిపల్లి పైడితల్లి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే కంబాల జోగులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ–ధర్మాదాయ శాఖ వారం రోజుల పాటు నిర్వహించనున్న ధర్మ ప్రచార కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని కోరారు. రాష్ట్రం బాగుండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాజాం టౌన్ కన్వీనర్ పి.శ్రీనివాసరావు, దేవాదాయ శాఖ ఈవో బి.వి. మాధవరావు, ఆలయ ధర్మకర్త వి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెలగవలసలో 'పొలంబడి'



సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ ఏడీ శ్యామసుందర్

బొబ్బిలి: మండలంలోని వెలగవలస గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యామసుందర్ రైతులకు అరటి తోటలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. అలాగే సేంద్రియ విధానాల ధ్రువీకరణకు వాడే రిజిస్టర్ల గురించి, వివరించారు. కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది లత, వేణు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన రేలారే రేలా



జానపద గీతాలాపన చేస్తూ నృత్యం చేస్తున్న రేలారే రేలా రఘు బృందం

రాజాం: స్థానిక ఆర్‌టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న నవదుర్గామాత ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం రాత్రి నిర్వహించిన రేలారే రేలా కార్యక్రమం అలరించింది. రేలారే రేలా ఫేమ్ రఘు బృందం ఆలపించిన జానపద గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆద్యంతం ఉత్సాహంగా కొనసాగిన ఈ కార్యక్రమాన్ని చూసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల వారు తరలివచ్చారు.

20న మండల సర్వసభ్య సమావేశం

బొబ్బిలి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 20వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పోతుల రవికుమార్ ఓ ప్రకటనలో సోమవారం వెల్లడించారు. ఎంపీపీ శంబంగి లక్ష్మీవేణుగోపాలనాయుడు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, సభ్యులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలో వివరించాలి

- పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



పార్టీ నేతలకు దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

తెర్లాం: ఆంధ్రప్రదేశ్‌కి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డే ఎందుకు మళ్లీ సీఎంగా కావాలో ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు కోరారు. సోమవారం స్థానిక పాత సినిమా హాల్ వద్ద పార్టీ మండల అధ్యక్షుడు తెంటు సత్యంనాయుడు అధ్యక్షతన జరిగిన పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన ఆయన వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి) అనే కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ అధినేత, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవంబర్ 1 నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు 45 రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారని తెలిపారు. పార్టీ మండల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ వలంటీర్లు ప్రతీ ఇంటికి వెళ్లి, సీఎం జగనన్న ఈ నాలుగున్నరేళ్లలో ప్రజలకు చేసిన మేలును వివరించాలన్నారు. అలాగే ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, అమలు చేసిన పథకాలను క్షుణ్ణంగా వివరించాలన్నారు. గతంలోని టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను ప్రజలే గమనించేలా అవగాహన కల్పించాలన్నారు. నవంబర్ 1 నుంచి జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కోరారు. సమావేశంలో ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి, బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ చేపేన సత్యనారాయణ, జెడ్పీటీసీ లూర్థు రామారావు, పార్టీ సీనియర్ నాయకులు ఎన్.బాబ్జీరావు, ఎం.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి



వంతెన నిర్మించాల్సిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

సంతకవిటి: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గారన్నాయుడుపేటలో సోమవారం పర్యటించిన ఎమ్మెల్యే కంబాల జోగులును గ్రామ సమీపంలోని సాయన్నచానల్ కాలువపై వంతెన నిర్మించాలని గ్రామస్తులు కోరారు. గతంలో కాలువపై ఉన్న ఇనుప వంతెన కూలిపోయిందని, దాని స్థానంలో కొత్తది నిర్మించాలని వినతించారు. స్పందించిన ఎమ్మెల్యే కాలువ వద్దకు చేరుకుని అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ఇంజినీరింగ్, ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడిన ఆయన తాత్కాలిక వంతెన నిర్మాణం నిమిత్తం రూ.27 లక్షలతో ప్రతిపాదనలు ఉన్నాయని తెలుసుకుని, ఆ నిధులను మంజూరు చేస్తామని, రెండు నెలల వ్యవధిలో ఇనుప వంతెన నిర్మించాలని అధికారులను ఆదేశించారు. రూ.3.50 కోట్ల నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరై, శాశ్వత వంతెన నిర్మాణం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీ వైస్ చైర్మన్ ఎస్.జగన్మోహనరావు, సర్పంచ్ ఎం.మోహనరావు, ఎంపీటీసీ జయసుధ పాల్గొన్నారు.

సకాలంలో సమస్యల పరిష్కారం

తెర్లాం: మండల స్థాయిలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి వచ్చిన ప్రజాసమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఎంపీడీవో శంబంగి రామకృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజలు వివిధ సమస్యల పరిష్కారానికి సమర్పించిన వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

రామభద్రపురం: రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజాసంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మున్‌నాయుడుతో కలిసి సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన ఈ నెల 18వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న వైఎస్సార్ సీపీ మండల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి హాజరై, పార్టీ మరింత బలోపేతానికి దిశానిర్దేశం చేస్తారన్నారు. పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు హాజరుకావాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్ష టోకెన్ల పంపిణీ



కంచరాంలో జగనన్న ఆరోగ్య సురక్ష టోకెన్లు అందిస్తున్న సిబ్బంది

రాజాం: మండలంలోని కంచరాం గ్రామంలో మంగళవారం జరగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి, టోకెన్ల పంపిణీ సోమవారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లిన వైద్య సిబ్బంది రక్త పరీక్షలు చేసిన అనంతరం ఈ టోకెన్లు అందించినట్లు ఈవోపీఆర్‌డీవో వి.శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద ఏర్పాటు చేసే వైద్యశిబిరానికి ఈ టోకెన్లతో వస్తే వైద్యసిబ్బంది వైద్యసేవలందిస్తారన్నారు.

బాధ్యతల స్వీకరణ

బొబ్బిలి: స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఈఈగా ఆవాల అనంతరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోతల్లేని నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. బొబ్బిలిలో లోవోల్టేజి సమస్య పరిష్కారానికి 9 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కంబాల జోగులు



పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే జోగులు

సంతకవిటి: రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిత్తారపురం,గారన్నాయుడుపేటల్లో సోమవారం పర్యటించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతీ ఇంటికి మేలు జరిగేలా పథకాలు రూపొందించి, అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఆ పార్టీ నేతలు, జన్మభూమి కమిటీలు సూచించిన వారికే పథకాలు దక్కేవన్నారు. ఇప్పుడు అలా కాదని, అర్హులై ఉంటే చాలని, పథకాలు వారి వద్దకే వస్తున్నాయన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, పథకాలు అందుతున్నాయన్నారు. ఆయా వ్యవస్థల సేవలకు దేశ వ్యాప్తంగా మంచి పేరుందన్నారు. ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, అధికారంలోకి తీసుకురావాలని, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఎస్.జగన్మోహనరావు, సర్పంచ్ ఎం.మోహన్, వైస్ సర్పంచ్ కె.సురేష్, ఎంపీటీసీ ఎం.జయసుధ, మండల జేసీఎస్ కన్వీనర్ ఆర్.రమేష్, ఎంపీటీసీలు పి.గణపతి, వి.రమణ, జి.సరేష్, బుజ్జి, డి.తిరుపతి, కె.వెంకటప్పలనాయుడు, కె.సన్యాసినాయుడు, ఆర్.రమణ, వి.శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనే ధ్యేయం



బాడంగి: దొంకినవలసలో బాల్యవివాహాల నిషేధంపై ప్రతిజ్ఞ చేస్తున్న సచివాలయ సిబ్బంది, మహిళలు



రాజాం: గడిముడిదాంలో ర్యాలీలో ఎంపీపీ సులోచన తదితరులు



రాజాం సిటీ: రాజాం పట్టణంలోని ఆదర్శనగర్‌లో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

- ఎంపీపీ లావేటి సులోచన, జెడ్పీటీసీ బండి నర్సింహులు

రాజాం: బాల్యవివాహాల నిర్మూలనే ధ్యేయంగా అందరూ కృషి చేయాలని ఎంపీపీ లావేటి సులోచన, జెడ్పీటీసీ బండి నర్సింహులు కోరారు. మండలంలోని గడిముడిదాం, పెనుబాక, బొద్దాం, పొగిరి గ్రామాల్లో బాల్యవివాహాల నిర్మూలనపై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, చిన్నవయసులో పెళ్లిళ్లు చేసుకోవడం ద్వారా అనేక అనర్థాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు వై.వెంకటేష్, ఎస్.వర్షిణి, యాక్సిస్ టు జస్టిస్ ఫేజ్ టు ప్రోగ్రాం వైసీబీ కమ్యూనిటీ సోషల్ కో–ఆర్డినేటర్ వి.లక్ష్మీనారాయణ, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.శంకరరావు, ఈవోపీఆర్‌డీ వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాజాం సిటీ: బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రతిఒక్కరూ నడుం బిగించాలని ఎంపీడీవో బాసూరి శంకరరావు కోరారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలని కోరుతూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ చేపట్టి, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ వి.శ్రీనివాసరావు, ఎంఈవో వై.దుర్గారావు, ఏపీఎం టి.దదికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం: బాల్యవివాహాలు చేసినా, ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమని ఎంపీడీవో రమామణి తెలిపారు. అంతర్జాతీయ బాల్యవివాహాల నిరోధక దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాల్యవివాహాల నిరోధంపై సిబ్బందితో కలిసి ఆమె ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆమె బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండకుండా వివాహం చేయకూడదన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు తిరుమలప్రసాద్, పెంటయ్య, ఏపీఎం రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో శంబంగి రామకృష్ణ, ఎంఈవో త్రినాధరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవివాహాలు జరగకుండా చూడాలని కోరారు. మండల కమ్యూనిటీ సోషల్ వర్కర్ చింతాడ హరీష్ బాల్యవివాహాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం బాల్యవివాహాలను రూపుమాపుదామంటూ ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు.

బాడంగి: మండలంలోని డొంకినవలస గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కలిగిస్తూ గ్రామ సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు.

సంక్షిప్తంగా...

ఆకట్టుకున్న హరికథా పారాయణం



హరికథ చెబుతున్న శిఖామణి భాగవతారిణి

రాజాం: ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా స్థానిక పట్టణంలోని పోలిపల్లి పైడితల్లి ఆలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ–ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన హరికథా పారాయణం ఆద్యంతం ఆకట్టుకుంది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆ స్థాన విద్వాంసురాలు శిఖామణి భాగవతరిణి హరికథను వినిపించి, భక్తులను అలరించారు. మహిసాసురమర్దిని అనే కథను హరికథ రూపంలో వీనులవిందుగా ఆలపించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో బి.వి.మాధవరావు, ఆలయ అర్చకులు వి.సూర్యనారాయణ శర్మ, ఆలయ ధర్మకర్త వి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాలను వేగవంతం చేయాలి

వంగర: జగనన్న కాలనీల్లోని గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని రాజాం హౌసింగ్ డీఈ గండి మురళీమోహన్ కోరారు. సోమవారం మండలంలోని మద్దువలస, వంగర, కె.కొత్తవలస, కొప్పర, శివ్వాం తదితర గ్రామాల్లో పర్యటించి, అక్కడి జగనన్న కాలనీల్లోని గృహాలను పరిశీలించిన ఆయన గృహాలు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో వివిధ గ్రామాలకు 1500 ఇళ్లు మంజూరయ్యాయని, వివిధ దశల్లో ఉన్న గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అప్రమత్తంగా ఉండాలి

రాజాం సిటీ: దసరా ఉత్సవాల నేపథ్యంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని రాజాం టౌన్ సీఐ కె.రవికుమార్ సూచించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆభరణాలు ధరించి, ఆలయాలకు వెళ్లినప్పుడు, రోడ్డుపై ఒంటరిగా వెళ్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మోటార్‌సైకిళ్లపై వస్తూ, ఆభరణాలు తెంపుకుని పోతున్నారన్నారు. ఈ తరహా సంఘటనలు ఇటీవల చాలా చోటుచేసుకున్నాయన్నారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే టోల్‌ఫ్రీ నంబర్ 100కి ఫోన్ చేసి, సమాచారమివ్వాలన్నారు.

బీజామృతం తయారీపై అవగాహన

రేగిడి: మండలంలోని అప్పాపురం గ్రామంలో బీజామృతం తయారీపై సోమవారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం ట్రైనీ మాస్టర్ కిరణ్‌కుమార్, యూనిట్ ఇన్‌చార్జ్ గౌరీశ్వరరావు ఆధ్వర్యంలో విత్తనాలు తెగుళ్ల బారిన పడకుండా చేపట్టాల్సిన చర్యలను వివరించారు. రబీ సీజన్‌లో వేసే పెసర, మినప పంటలకు సంబంధించిన విత్తనాలను ముందుగా ఆవుపేడ, ఆవుమూత్రం, కిల్లీ సున్నం, పుట్టమన్ను వంటి వాటితో కలిపి వాడితే విత్తనాలు చెడిపోవన్నారు. కార్యక్రమంలో ఐసీఆర్‌పీ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

చెత్తసేకరణ బుట్టల అందజేత

రేగిడి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పలు పంచాయతీలకు కేటాయించిన చెత్త సేకరణ బుట్టలను ఎంపీపీ దార అప్పలనరసమ్మ చేతులమీదుగా పంచాయతీ కార్యదర్శులకు సోమవారం అందజేశారు. వీటిని గ్రామాల్లోని ప్రజలకు ఇచ్చి, వాటిల్లో తడి, పొడి చెత్త వేసి క్లాప్‌మిత్రలకు అందజేసేలా చూడాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో డి.శ్యామలకుమారి, వైస్ ఎంపీపీలు టి.అచ్చెన్నాయుడు, వి.జగన్మోహనరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


ఘనంగా ఆలయ ప్రారంభోత్సవం

రేగిడి: మండలంలోని ఉప్పర్నాయుడువలసలో కొత్తగా నిర్మించిన ముంగర్లమ్మ ఆలయాన్ని సోమవారం ప్రారంభించారు. గ్రామస్తులంతా కలిసి నిర్మించుకున్న ఆలయం కావడంతో ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ, విగ్రహ తిరువీధి అట్టహాసంగా నిర్వహించారు. మహిళలంతా ఆలయానికి చేరుకుని, అమ్మవారికి ముర్రాటలు సమర్పించి, పూజలు చేశారు.

దేశాలమ్మ సంబరాలు

రేగిడి: మండలంలోని వన్నలి గ్రామంలో దేశాలమ్మ సంబరాలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామదేవత అసిరితల్లి ఉత్సవాల్లో భాగంగా తొలుత ఈ సంబరాలు నిర్వహించామని సర్పంచ్ గార రమణ తెలిపారు. మహిళలంతా ముర్రాటలతో ఆలయానికి చేరుకుని, దేశాలమ్మకు ప్రత్యేకాభిషేకాలు, పూజలు చేశారు.

భూహక్కు పత్రాల పంపిణీ..



భూహక్కు పత్రాలు అందజేస్తున్న సర్పంచ్ వసుంధర

బొబ్బిలి: మండలంలోని కమ్మవలసలోని రైతులకు సర్పంచ్ పిల్లా వసుంధర చేతులమీదుగా భూహక్కు పత్రాలు సోమవారం పంపిణీ చేశారు. జగనన్న భూ హక్కు–భూ రక్ష పథకం ద్వారా ప్రభుత్వం రైతులకు తమ భూములపై శాశ్వత హక్కు కల్పిస్తూ డిజిటలైజ్ పట్టాలు అందిస్తోందని సర్పంచ్ తెలిపారు. భూముల రీసర్వే ద్వారా ఎన్నో ఏళ్లుగా రైతుల మధ్య నెలకొన్న భూ తగాదాలు పరిష్కారమయ్యాయన్నారు.